హైదరాబాద్ వార్త

6న ప్లాటినం జూబ్లీ వేడుకలకు
సిద్ధమైన 1104 యూనియన్

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త : విద్యుత్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించిన టీఈఈ 1104 యూనియన్ 75వసంతాలు పూర్తి చేసుకుంది. 76వ వసంతంలోకి అడుగుపెట్టబోతున్న శుభ సందర్భాన్ని పుర స్కరించుకుని ఈ నెల 6న రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడలోని బీఎంఆర్ సార్థ కన్వెన్షన్‌లో ప్లాటినం జూబ్లి వేడుకలను జరుపు కునేందుకు సిద్ధమైంది. 1950 ఫిబ్రవరి 12న విజయవాడ కేంద్రంగా ఏడు గురు సభ్యులతో ఆవిర్భవించిన ఈ సంఘం విద్యుత్ సంస్థల్లోనే అత్య ధిక సభ్యులను కలిగి ఉంది. విద్యుత్ సంస్థల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించింది. ఈ వేడుకలకు ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ముఖ్య అతిథిగా, కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లురవి, చామలకిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరామ్, ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ కార్యదర్శి

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న 1104 యూనియన్ నాయకులు సాయిబాబా తదితరులు

మోహన్‌శర్మ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ నవీన్ మిట్టల్, తెలంగాణ విద్యుత్ సంస్థల సీఎండీలు విశిష్ట అతిథులుగా హాజరుకానున్నట్లు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి జి.సాయి బాబా ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పని చేస్తున్న విద్యుత్ కార్మికులంతా ఈ వేడులకు హాజరు కాబోతున్నట్లు ప్రకటించారు. కార్మిక యూనియన్ చరిత్రలో ఇదో మైలురాయి అని స్పష్టం చేశారు.

పద్మావ్యూహంలో చిలకలగూడ చౌరస్తా

* ట్రాఫిక్ పోలీసులు లేక వాహదారుల తిప్పలు
* ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయని అధికారులు
* చలాన్‌లు విధించడంలో శ్రద్ధ చూపుతున్న అధికారులు

సికింద్రాబాద్, జనవరి ప్రభాతవార్త

చిలకలగూడ చౌరస్తాలో అస్తవ్యస్త ట్రాఫిక్‌తో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలు దిక్కుల నుంచి వచ్చే వాహనాలు ఇష్టానుసారంగా ప్రయాణిస్తుండడంతో చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. వాహనాలను నియం త్రించడానికి ట్రాఫిక్ పోలీసులు అందుబాటులో ఉండకపోవడంతో వాహనాలు ఇష్టారీతిన ప్రయా ణిస్తున్నాయి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం కోసం పోలీసుల ఆచూకీ ఇక్కడ కరువైంది. ట్రాఫిక్ పోలీ సులు వాహనాల మాటునా, చెట్లచాటున ఉంటూ హెల్మెట్ లేని వాహనాల ఫొటోలు తీయడానికి తప్ప ట్రాఫిక్ నియంత్రణ పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఛాలాన్‌లు వేయడం పట్ల ఉన్న శ్రద్ధ వాహనాలను నియం త్రించడంలో లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులకు చిలకలగూడ చౌరస్తా వాహనదారుల పట్ల పద్మ వ్యూహంలా తయారవుతోంది.

కనిపించని ట్రాఫిక్ సిగ్నల్స్....

నిత్యం రద్దీతో ఉండే చిలకలగూడ చౌరస్తా వద్ద అధికారులు ఇప్పటివరకు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనదారులు ఎవరికి వారు ముందుగా వెళ్ళిపోవాలని పోటాపోటీగా వాహనాలను పోనిస్తున్నారు. దీంతో నిత్యం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పుడప్పుడు ఆటోడ్రైవర్‌లకు, వాహనదారులకు హెల్మెట్ పెట్టుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి ట్రాఫిక్ పోలీసులు చిలకలగూడ చౌరస్తాను ఉపయోగించుకుంటున్నారు. అడపా దడపా ట్రాఫిక్ పోలీసులు కనిపించినా వాహనా లకు ఛాలన్‌లు విధించడానికి కనిపిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. వాహనదారులు ఎన్ని తిప్పలుపడుతున్నా పోలీసులు స్పందించక పోవడంపట్ల వాహనదారులు మండి పడుతున్నారు.

రద్దీతో కూడిన చౌరస్తా...

చిలకలగూడ చౌరస్తాలో నిత్యం వాహనదారుల తో గజిబిజిగా ఉంటుంది. జామై ఉస్మానియా, ఉస్మానియా యూనివర్సిటి నుంచి సీతాఫల్‌మండి మీదుగా చిలకలగూడ చౌరస్తా చేరుకుంటాయి. అలాగే ముషీరాబాద్, మెట్టుగూడ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ రైతిఫైల్ బస్టాప్, రైల్వేస్టేషన్ 10 నంబర్ ప్లాట్‌ఫామ్‌ల నుంచి నిత్యం వేల సంఖ్య లో వాహనాలు వస్తుంటాయి. ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడంతో తరచుగా ఎక్కడివాహనాలు అక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. వాహనాలను క్రమబద్ధీకరించాల్సిన ట్రాఫిక్ పోలీ సులు అందుబాటులో ఉండకపోవడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ముషీరాబాద్ నుంచి, రైల్వేస్టేషన్ 10 నంబర్ ప్లాట్‌ఫామ్ నుంచి వచ్చే వాహనాలు చిలకలగూడ చౌరస్తా వరకు వచ్చి ఇక్కడి నుంచి రేతిఫైల్ బస్టాపు వద్ద కుడివైపుకు మలుపు తిప్పుకొని చిలకలగూడ చౌరస్తా వరకు వచ్చి అక్కడి నుంచి వారు వెళ్ళాల్సిన మార్గంలో ప్రయాణించాల్సి ఉండగా రేతిఫైల్ ఆర్‌యూబీ వద్దే వాహనాలకు అడ్డుగా వచ్చి మలుపుతిప్పుకుం టున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు అధికమవు తున్నాయి. ట్రాఫిక్ అధికారులు లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వ్యవహరించి ట్రాఫిక్ జామ్‌కు కారకులవుతున్నారు.

సంక్రాంతి ఎఫెక్ట్..!

సొంతూళ్లకు వెళ్లాలనుకునేవారికి చుక్కలు చూపిస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్

పండగటూర్‌కు వెళ్లాలంటే ప్రైవేటు ట్రావెల్స్ నిలువు దోపిడీ

ఐదుగురు సభ్యులున్న ఫ్యామిలీటూర్ విశాఖకు రూ. 30 నుంచి రూ. 40 వేలు ఇచ్చుకోవాల్సిందే...

సీటుకో రేటు..ప్రైవేటు రూటే సెపరేటు.!

పండగరద్దీలో ప్రయాణీకులకు తప్పని పాట్లు

హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త

సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లాలను కునేవారికి ఇప్పటినుంచే ప్రైవేట్ ట్రావెల్స్ చుక్కలు చూపిస్తున్నాయి. ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు ఆల్రెడీ ఫుల్ అయ్యాయి. రైళ్లలో ఇక చెప్పనక్కర లేదు. స్లీపర్, టూటైర్, త్రీటైర్, ఫస్ట్‌క్లాస్ ఏసీల్లో రిజర్వేషన్ చేసుకునే వీల్లేదు. ఏ ట్రైన్ రిజర్వేషన్ ఓపెన్ చేసినా రిగ్రెట్ చూపిస్తోంది. తత్కాల్‌లో రిజర్వేషన్ చేసుకోవచ్చా అంటే అతి కత్తి మీద సాములాంటిది. సరిగ్గా ఆ టైమ్‌లోనే ఐఆర్‌సిటిసి యాప్ హ్యాంగ్ ఇస్తుంది. సర్వర్ డౌన్ అవ్వడం, పేమెంట్ ఫెయిల్ అవ్వడం జరుగుతాయి. రెండంటే రెండే నిమిషాల్లో తత్కాల్ టికెట్లు హాట్ కేకుల్లా అయిపోతాయి.ఇక మిగిలిన ఆప్షన్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు. సంక్రాంతి, దసరా వంటి పెద్ద పండుగలు వస్తేచాలు దొరికిందే సందు అన్నట్లుగా టికెట్ ధరలను ఇష్టారాజ్యంగా పెంచే స్తాయి. టికెట్లు ఇప్పటికే పూర్తిగా నిండిపోవడం తో ప్రైవేటు ఆపరేటర్లు ఇదే అదునుగా ఛార్జీలను భారీగా పెంచేశారు. కొన్ని మార్గాల్లో విమాన టికెట్ ధరలను మించి బస్సు చార్జీలు ఉండటం ప్రయా ణికులను ఆందోళనకు గురిచేస్తోంది. సంక్రాంతి పండగ జనవరి 13, 14 తేదీల్లో రానుండగా దానికి ముందు వారాంతం కలిసి రావడంతో ఈ నెల 9, 10 తేదీల్లో ప్రయాణాలకు తీవ్రమైన డిమాండ్ ఏర్పడింది. ఈ అవకాశాన్ని ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటు న్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విశాఖ పట్నం, విజయవాడ, రాజమండ్రి వెళ్లే బస్సుల టికెట్ ధరలు ఆకాశాన్నంటాయి. సాధారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు బస్సు ఛార్జీ రూ.700 ఉంటుంది. కానీ, పండుగ పేరు చెప్పి ఈ టికెట్‌ను రూ.2700 నుంచి రూ.4000 వరకు పెంచేశారు. నలుగురు సభ్యులున్న ఒక ఫ్యామిలీ ఊరెళ్లాలంటే రూ.10 వేల నుంచి 16 వేల వరకు వెళ్లేందకే ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి. తిరిగి వచ్చేటప్పుడు ట్రావెల్స్ బస్సులు ఓన్లీ వన్ ఆప్షన్ అయితే మళ్లీ అదే స్థాయిలో టికెట్ల కోసం వెచ్చించాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులో టికెట్ ధర సుమారు రూ.1,880 ఉండగా, ప్రైవేటు స్లీపర్ బస్సుల్లో ఇదే ధర రూ.5,000 నుంచి రూ. 6,999 వరకు పలుకుతోంది. ఇదే మార్గం లో జనవరి 9న విమాన టికెట్ ధర సుమారు రూ.6,500 మాత్రమే ఉండటం ఆశ్చర్యకరం. అంటే బస్సు ప్రయాణం విమానం కంటే ఖరీదు గా మారింది. ఈ లెక్కన ఐదుగురు సభ్యులున్న ఒక కుటుంబం ప్రైవేట్ బస్సులో విశాఖపట్నం వెళ్లాలంటే కేవలం టికెట్లకే రూ.30,000నుంచి రూ.35,000 వరకు ఖర్చు చేయాల్సిన దారుణ పరిస్థితి ఉంది. పైగా బస్సుల్లో ఒక్కో సీటుకు ఒక్కో రేటు ఉంటుంది. ఆదాయమే లక్ష్యంగా ప్రైవేటుట్రావెల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారం గా ఓపెన్ గానే దోచుకుంటుంటే ప్రభుత్వాలు వీటిపై స్పందించకపోవడం గమనార్హం. పండుగ సీజన్లలో ట్రావెల్స్ బస్సుల్లో టికెట్ రేట్ల పెంచా లంటే ఒక లిమిట్ విధించి, దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ టికెట్ రేట్లతో సంక్రాంతి పండక్కి దాచుకున్న డబ్బు లన్నీ టికెట్లకే ధారపోయాల్సి వస్తోందని మధ్య తరగతి ప్రజలు వాపోతున్నారు. పండుగ ముందు ఎన్ని స్పెషల్ బస్సులు, రైళ్లు నడిపినా వాటితో ప్రయాణికుల అవసరాలు తీరడం లేదన్నది వాస్త వం. పండగ రద్దీని తట్టుకునేలా ప్రభుత్వం ప్రత్యేక బస్సులు, రైళ్లను ప్రకటించినా అవి డిమాండ్‌కు సరిపడా అందుబాటులో ఉండడంలేదు. దీంతో ప్రయాణికులు ప్రైవేట్ ఆపరేటర్లను ఆశ్రయించక తప్పడం లేదు. ఈ దోపిడీని అరికట్టేందుకు రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఆర్టీసీ స్పందించి రద్దీకి తగినట్లుగా బస్సులు నడపాలని ప్రయాణి కులు కోరుతున్నారు. తరచూ ఫిట్‌నెస్‌లనీ, స్కూలు బస్సులకు పరీక్షలని హడావిడిచేసే ఆర్టీయే అధికారులు ఈ ప్రైవేటు రేట్లపెంపుపై మౌనంగా ఉన్నారంటే చూసీ చూడనట్లు వ్యవహ రిస్తున్నారని,ఆర్టీయేలో అవినీతికి ఇదే నిదర్శనం అంటూ ప్రయాణీకులనుంచే తీవ్రస్థాయి విమర్శలు ఎదురవుతున్నాయి. పోలీస్, రెవెన్యూ ఆర్టీసీ సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తే తప్ప ఈ టికెట్ల ధరలు నియంత్రణ సాధ్యం కాదని వెంటనే రేవంత్ సర్కారు స్పందించాలని ప్రయాణీకులు వాపోతున్నారు.

అమెరికాలో తెలుగు పండుగల సంస్కృతి,
సాంప్రదాయాల పరిరక్షణకు కృషి : చల్లా జయంత్‌రెడ్డి

సరూర్‌నగర్, జనవరి 4ప్రభాతవార్త: ప్రపంచంలో అగ్రదేశమైన అమెరికా లోనూ తెలుగు పండుగల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ జరుగు తున్నదని అమెరికా తెలుగు అసోసియేషన్(ఆటా) అధ్యక్షుడు చల్లా జయంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసోసియేషన్ తరపున అన్ని నగరాల్లో మన ప్రధాన పండుగల సాంప్రదాయాలను కొనసాగిస్తున్నామని ఆయన వెల్లడించారు. హైదరాబాద్ సమీపంలోని జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీలో స్థానిక మాజీ ఉప సర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిష్టా త్మకంగా ఏర్పాటు చేసిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఆయన తన సతీమణి, అమెరికాలో తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం (టిడిఎఫ్) మాజీ అధ్యక్షురాలు చల్లా కవితారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు పోటీల న్యాయ నిర్ణేతలతో కలిసి మహి ళలు వేసిన రంగవల్లులను పరిశీలించారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ సభలో వారు విజేత మహిళలకు పట్టు చీరలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చల్లా జయంత్‌రెడ్డి మాట్లా డుతూ దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా అమెరికాలో ఉంటున్న తాను స్వగ్రామం జిల్లెలగూడలో జరిగిన సంక్రాంతి రంగవల్లుల పోటీలకు హాజరు కావడం, ప్రత్యక్షంగా చూడడం సంతోషంగా ఉందని అన్నారు. మన పండు గల సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిస్తున్న వారందరినీ ఆయన ప్రశంసించారు. అమెరికాలోనూ మన సాంప్రదాయాలను నిలబెడుతున్నా

ముగ్గుల పోటీల విజేతలకు పట్టు చీరలను ప్రదానం చేస్తున్న దృశ్యం

మనీ ఇందులో భాగంగా పలు నగరాల్లో అమెరికా తెలుగు అసోసియేషన్ తరపున పండుగల ప్రాశస్త్యం, వాటికి సంబంధించిన సాంస్కృతిక కార్య క్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. స్వగ్రామం జిల్లెలగూడలో సుదీర్ఘ కాలం పాటు సర్పంచ్‌గా పని చేసి ప్రజలకు సేవలందించిన తన తండ్రి స్వర్గీయ చల్లా లింగారెడ్డి స్మారకార్థం స్థానిక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని దానిని అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి సంవత్సరం ప్రతిభ గల ఉత్తమ విద్యార్థులకు నగదు స్కాలర్‌షిప్‌లను అందజేసి చదువులో ప్రోత్సహి స్తున్నామని జయంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం మాజీ అధ్యక్షురాలు చల్లా కవితారెడ్డి మాట్లాడుతూ సందేశాత్మకంగా, స్ఫూర్తిదాయకం గా ముగ్గులను వేసిన మహిళలను అభినందించారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే విధంగా సంక్రాంతి ముగ్గులు వేసిన ప్రతి మహిళా ఈ పోటీల్లో విజేతేనని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కందాల బాబు, బెడదల కృష్ణారెడ్డి, శంకర్‌నాయక్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణలో అన్ని వర్గాలకు సముచిత స్థానం
మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

కంటోన్మెంట్, జనవరి 4 ప్రభాతవార్త:

తెలంగాణలో తమిళ్ సంస్కృతి సంప్రదాయాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుం దని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ బుర్ర వెంకటేశంలు తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ హరిహర కళాభవన్‌లో తెలంగాణ తమిళ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముప్పై రూమ్ విజ్ హా 7వ వార్షికోత్సవ వేడుక లకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. తమిళ సంస్కృతిని చాటి చెప్పే విధంగా పలు వివిధ కళా బృందాల చేత పలువురిని అలరించే విధంగా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. తెలంగాణలో 10 లక్షలకు పైగా తమిళియన్‌లు జీవిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఐఏఎస్,ఐపిఎస్ వంటి హోదాల్లో అధికారులు విధులు నిర్వహిస్తు న్నారు. అదే విధంగా వ్యాపార వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో ఉన్న వారికి తెలంగాణలో తమిళ్ భవన్, తమిళ ప్రభుత్వ స్కూళ్లను ఏర్పాటు చేయాలని సంఘం అధ్యక్షులు ఎం.కె.బోస్, ఉపాధ్యక్షులు పి.ధర్మశీలన్, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.రాజుకుమార్, కోశాధికారి నెహ్రూ శస్త్రీలు వారి దృష్టికి తెచ్చారు.

ఈ కార్యక్రమంలో తమిళ్ సంఘం ప్రతినిధులు రాజుకుమార్, రాజేంద్రన్, కుమార రాజన్, జగదీశ్, రాజన్ ముత్తు స్వామి, వాసన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి పొంగల్, డ్యాన్స్ వంటి వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

అడ్డు వస్తున్నాడని.. ప్రియుడితో కలిసి
భర్తను హతమార్చిన భార్య

నాచారం, జనవరి 4 ప్రభాతవార్త : మల్లాపూర్‌లో అనుమానాస్పదం గా మృతి చెందిన ప్లంబర్ హత్యను పోలీసులు చేదించారు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే కారణంగా ప్రియుడితోకలిసి భర్తను హత్య చేసింది. ప్రియుడుతో కలిసి మద్యం తాగించి..మత్తులో ఉన్న భర్తను ఇనుప రాడ్‌తో తలపై బాది హత్య చేసింది. నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈఘటన నాచారం ఇన్‌స్పెక్టర్ ధనుంజయగౌడ్ కథనం ప్రకారం.. ఒడిస్సాక జాస్పూర్ జిల్లా ఇచ్చాపూర్‌కు చెందిన నారాయణ బెహరా(35) వృత్తిరీత్యా ప్లంబర్. ఏడాది క్రితం మల్లాపూర్ మీర్పేట్ శాంతినగర్‌లో భార్య బంధిత బెహరా(27), కుమార్తె(6)తో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఆమె మల్లాపూర్ ఎన్ఎఫ్‌సి కంపెనీలో కాంట్రాక్ట్ స్వీపర్‌గా పనిచేస్తుంది. అద్దె ఇంట్లో పక్కరూమ్‌లోఉన్న బీహార్ బుక్సర్ జిల్లాకు చెందిన విద్యాసాగర్(25) వివాహితుడు. వృత్తిరీత్యా వెల్డర్. విద్యాసాగర్‌తో ఆమె సన్నిహితంగా ఉంటూ 4 నెలల నుంచి వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. ఈ విషయం భర్తకు తెలియడంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. భర్త నారాయణను అడ్డుతొలగించుకోవడానికి ప్రణాళిక వేశారు. నూతన సంవత్సరం సందర్భంగా మృతుడు నారా యణ, ప్రియుడు విద్యాసాగర్ మద్యం తాగారు. అర్ధరాత్రి దాటిన తర్వాత మద్యంమత్తులో ఉన్న నారాయణ తలపై ప్రియుడు విద్యాసాగర్, మృతుడి భార్య బంధిత ఇనుపరాడుతో బలంగాకొట్టారు. దీంతో తీవ్ర గాయమై మృతి చెందాడు. మృతదేహంతోనే ఉదయం 10 గంటల వరకు భార్య పనులు చేసుకుంటూ పాపను పాఠశాలకు పంపింది. ఆమె ప్రియుడు విద్యాసాగర్ పరారయ్యాడు.

హత్య చేసినట్లు అంగీ కరించిన భార్య..

ప్లంబర్ నారాయణను తోటి కార్మికులు పని కోసం ఉదయం ఇంటి వద్దకు వచ్చారు. దీంతో నారాయణ చనిపోయాడని వారికి చెప్పింది. మరణవార్త తెలియగానే శుక్రవారం ఉదయం 100 డయల్‌నెంబర్ ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతిపై ఆరా తీశారు. మృతుడి భార్య తానే భర్తను హత్య చేసినట్లు అంగీకరించింది. కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితు రాలు బంధిత బెహరా ను, ఆమె కుమార్తెను పోలీసులు అదుపులో తీసుకున్నారు. పరారి లో ఉన్న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.



భర్తను హత్య చేసిన బందితబెహర, ప్రియుడు విద్యాసాగర్ (ఫైల్)

సంక్రాంతికి ఊరెళ్లేవారికి అలర్ట్

హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త : సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్‌లో ఉన్న సెటిలర్లు, ఏపీకి చెందిన వారితో పాటు తెలంగాణలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెం దిన ప్రజలకు తమ స్వగ్రామాలకు వెళ్తుం టారు. తాజాగా ఇలా వెళ్లే కుటుంబాల సంఖ్య పెరుగు తున్న నేపథ్యంలో, నగర పోలీసులు అప్రమత్త మయ్యారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు ముం దస్తు జాగ్రత్తగా తమ పరిధిలోని సమీప పోలీస్ స్టేషన్, బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఇలా సమాచారం ఇవ్వడం వల్ల పోలీసులు తమ రెగ్యులర్ పెట్రో లింగ్‌లో ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతా రని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ తెలిపారు. అలాగే నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అదే సమ యంలో, ప్రయాణాలు చేసేటప్పుడు ఇళ్లలో నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఉంచవద్దని పోలీ సులు గట్టిగా సూచించారు. వాటిని బ్యాంకు లాకర్లు, ఇతర సురక్షితమైన ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలని కోరారు. చిన్నపాటి జాగ్రత్తలు దొంగతనాల నివా రణకు తోడ్పడతాయని, తద్వారా పండు గను ప్రశాంతంగా జరుపుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే తక్షణమే డైల్ 100కు కాల్ చేయాలని, ప్రజల ఆస్తిపాస్తుల రక్షణకు హైదరాబాద్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సీపీ సజ్జనార్ తన ఎక్స్ పోస్టులో పునరుద్ఘాటించారు.

సీపీ సజ్జనార్

భర్త వివాహేతర సంబంధాన్ని గుట్టురట్టు చేసిన భార్య

తనపై దాడి చేశారంటూ భర్త ఫిర్యాదు

ఒకరిపై ఒకరు ఫిర్యాదులు

ఇరువురిపై కేసు నమోదు

ఎల్.బి.నగర్, జనవరి 4 ప్రభాతవార్త: భార్యా పిల్లల్ని వదిలేసి మరో మహిళతో వివాహేతర సం బంధం పెట్టుకున్న భర్త భార్య గుట్టురట్టు చేసింది. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితురాలు సైదాబాద్‌కు చెందిన జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం... సైదాబాద్ చంద్రయ్య హాట్స్‌కు చెందిన ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో అటెండర్ (ఐజి ఆఫీస్ రికార్డ్ అసిస్టెంట్)గా విధులు నిర్వహిస్తున్న బాబు జ్యోతికి మేన బావ అవుతాడు. వీరిద్దరూ 2010 అక్టోబర్ 22న ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు మగపిల్లలు. పిల్లల ఆరోగ్య పరిస్థితులు బాగా ఉండదని జ్యోతి వివరిం చింది. 2017లో అదనపు కట్నం కోసం వేధించగా పెద్ద మనుషుల మధ్య సయోధ్యకు తెచ్చినప్పటికీ 2020లో చార్మినార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అయితే తనను ప్రేమ వివాహం చేసుకొని మరో మహిళతో చాలా సంవత్సరాలుగా వివాహే తర సంబంధం పెట్టుకున్నాడని తెలిపింది. ఈ విషయాన్ని గతంలో ప్రశ్నించినందుకు తనపై దాడి చేసి తీవ్రంగా కొట్టాడని ఈ విషయమై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

బాబును చితకబాలుతున్న కుటుంబ సబ్యులు, వివరాలు వెల్లడిస్తున్న బాధితురాలు జ్యోతి

తనను వదిలేసి కాంచన అనే మరో మహిళతో సహజీవనం సాగిస్తున్నాడని తెలిపింది. కాగా న్యూ దిల్‌సుక్‌నగర్ రోడ్‌నెంబర్ 3లో కాంచనతో తన భర్త బాబు సహజీవనం సాగిస్తున్నాడనే విషయాన్ని ఆది వారం చైతన్యపురి పోలీసులకు వివరించి భర్త సం బంధాన్ని పోలీసులకు తెలిసేలా బహిర్గతం చేసింది. పోలీసులు వచ్చేలోపే జ్యోతి కుటుంబ సబ్యులు బాబును నిలదీయగా ఇరువురి మధ్య తీవ్ర తోపు లాట జరిగింది. వివాహేతర సంబంధం ఎందుకు పెట్టుకున్నావని జ్యోతి బంధువులు బాబును నిల దీస్తున్న క్రమంలో గొడవ జరగగా మహిళలు బాబును చితకబాదారు. సంఘటన స్థలానికి చేరు కున్న పోలీసులు ఇరువురిని పోలీస్‌స్టేషన్‌కు తీసు కువెళ్లారు. అయితే భార్య తరపు వారు తనపై దాడి చేసి చితకబాదారని బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనారోగ్య పరిస్థితుల కారణంగా ఇబ్బం దులు పడుతున్నామని తన తల్లి మమ్మల్ని పోషి స్తుందని జ్యోతి తెలిపింది. తనకు న్యాయం జరిగే విధంగా అధికారులు బాబుపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు విజ్ఞప్తి చేసింది ఇరువురి ఫిర్యాదులను పరిశీలించిన పోలీసులు ఇరువురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

స్విమ్మింగ్‌పూల్‌లోపడి బాలుడి మృతి

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 4, ప్రభాతవార్త :

ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు స్విమ్మింగ్‌పూల్‌లో పడి మూడేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపేట్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చంద్ర నగర్‌లోని సంతోష్ నిలయంలో నివాసం ఉంటున్న ఎం శరత్ కుమార్ కుమారుడు మచ్చ భక్తుని అర్జున్ కుమార్ (3) కుటుంబ సభ్యులతో కలిసి నిజాంపేట్ లోని వర్టెక్స్ ప్రైమ్ అపార్ట్మెంట్స్‌లో ఉన్న బంధువుల ఇంటికి వచ్చారు. కాగా ఆదివారం ఉదయం బాలుడు మచ్చ భక్తుని అర్జున్ కుమార్ మెట్ల ద్వారా నడుచుకుంటూ వచ్చి గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆడుకుంటున్నాడు. దీంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు బాలుడు కోసం వెతకగా అప్పటికే ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్‌లో పడిపోయిన బాలుడు నీళ్లలో విగత జీవిగా మిగిలాడు. స్విమ్మింగ్‌పూల్ నుండి బయటికి తీసిన బాలుడికి సిఆర్పి చేసి ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకుండా పోయింది. ఈ మెరకు కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులను బెదిరించిన ఆటోడ్రైవర్‌పై కేసు

చాంద్రాయణగుట్ట, జనవరి 4 ప్రభాతవార్త :

చనిపోయిన పాముతో ట్రాఫిక్ పోలీసులను బెదిరించిన ఆటోడ్రైవర్‌పై చాంద్రాయణగుట్ట పోలీ సులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆర్.గోపి తెలిపిన వ

లూయీస్ బ్రెయిలీ జయంతిలో దత్తాత్రేయ, కొత్తకాపు అరుణ

లూయీస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలు

పాల్గొన్న హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయ, కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, జనవరి 4 ప్రభాతవార్త: అంధుల అక్షర ప్రధాత లూయీస్ బ్రెయిలీ 217వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వ అంధుల వసతిగృహం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధులకు లిపిని తయారుచేసిన లూయీస్ బ్రెయిలీ, వారికి అక్షర ప్రధాతగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాకేష్‌భవాని, శ్రీశైలం, కొల్లి నాగేశ్వర్‌రావు, వీరరాఘవులు, ఆహ్వాన కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ విజేతను అభినందించిన మహేశ్వర్‌రెడ్డి



రెజ్లింగ్ క్రీడాకారున్ని అభినందిస్తున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్, జనవరి 4 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లికి చెందిన గణేష్ కుమారుడు భరత్‌కుమార్ 2025 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ 74 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అతనిని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జె.ఎం.ఆర్.మాట్లాడుతూ భరత్ అంతర్జాతీయ క్రీడారంగాల్లో ప్రతిభకనబర్చి కంటోన్మెంట్‌కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

గాయిత్రినగర్ కాలనీగా అభివృద్ధికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న వేముల కృష్ణారావు

యూసుఫ్‌గూడ, జనవరి 4, ప్రభాతవార్త : కాలనీలో సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేయటం జరుగుతుందని గాయిత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారావు అన్నారు. ఆదివారం కాలనీలోని సీనియర్ సిటిజన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో కాలనీ వాసులతో పాటు సీనియర్ సిటిజన్ ఫోరం, గాయిత్రినగర్ ఉత్సవ కమిటీ వెల్ఫేర్ అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు. కాలనీలో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై సమీక్షించటంతోపాటు రాబోయే రోజుల్లో కాలనీలో చేపట్టే పనులపై చర్చించుకున్నారు. ఇప్పటికే 60 ఫీట్ల రోడ్డులో పనులు మొదలయ్యాయని గాయిత్రినగర్ నుంచి మాదాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి అనుసంధానం గురించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి చర్చించుకున్నారు. కాలనీలో కోట్లాది రూపాయల వ్యయంతో స్థానిక శాసనసభ్యులు మాదవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ సహాయ సహకారాలతో అనేక పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచేలా గాయిత్రినగర్ కాలనీని తీర్చిదిద్దుకోవటం జరుగుతుందని అధ్యక్షులు కృష్ణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ చైర్మన్ లక్ష్మణ్ గుప్తా, వైస్ చైర్మన్ కాశినాథ చారి, కోశాధికారి లతా జితేందర్, జాయింట్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్ గుప్తాతో పాటు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా రామజన్మభూమి పుస్తకంపై చర్చ



చర్చలో పాల్గొన్న జస్టిస్ పి.నవీన్‌రావు, శ్రీధర్ పోతరాజు తదితరులు

నాంపల్లి, జనవరి 4 ప్రభాతవార్త : మెగాసిటీ నవకళావేదిక ఆధ్వర్యంలో కేస్ ఫర్ ర్యామ్ పుస్తక సహరచయిత, భారత సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీధర్ పోతరాజు పుస్తకంపై పరస్పర చర్చ, చట్టపరమైన ప్రసంగం కార్యక్రమం జరిగింది. కేస్ ఫర్ రామ్ కేవలం ఒక న్యాయపోరాటం మాత్రమే కాదు, అది మన సత్యం, ధర్మం, భారతీయ సనాతనధర్మాన్ని కాపాడే గౌరవమని, శతాబ్దాల విశ్వాసాన్ని, చరిత్ర సాక్ష్యాలను న్యాయబద్ధతతో ధైర్యంగా ప్రపంచానికి చాటిచెప్పింది. ఈపుస్తకం, చరిత్ర తరతరాల యువతకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. చింతల శ్రీనివాస్ ప్రార్థనాగీతంతో ప్రారంభమైన న్యాయవాది డి.జగదీశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు, సుప్రీంకోర్టు న్యాయవాది, పుస్తక సహ రచయిత శ్రీధర్ పోతరాజు, గౌరవ అతిథులుగా జాతీయ పసుపుబోర్డు కార్యదర్శి, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ ఎన్.భవానీశ్రీ, కస్టమ్స్, జిఎస్‌టి అదనపు కమిషనర్ విడిఎస్ఎస్.నాగార్జున్ గాంధీ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా పుస్తక సహ రచయిత శ్రీధర్ పోతరాజు కేస్ ఫర్ రామ్ రచనా నేపథ్యాన్ని వివరించారు.

పాలసీదారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడం విశేషం

చిక్కడపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త) : ప్రసిద్ధ భారతీయ ముఖ్య జీవిత బీమా సలహాదారు కౌటికే విఠల్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త మానేపల్లి మురళీకృష్ణ హాజరై ప్రారంభించి ప్రసంగించారు. కాన్సర్ ఆసుపత్రి వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానేపల్లి మురళీకృష్ణ అతి సమీప బంధువు ప్రియా గోల్డ్ ఆయిల్ యజమాని బుక్క శ్రీనివాస్, న్యాయవాది మడిపల్లి రవి, విఠల్ సతీమణి కావ్య, కుమారుడు ఆదిత్య, ఆవోపా హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మడుపల్లి రవిగుప్తా, విఠల్ మిత్రులు ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తూ, విఠల్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. కౌటికే విఠల్ మాట్లాడుతూ నా విలువైన పాలసీదారులు ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.అని తెలిపారు.

"మీ సమస్య-మా బాధ్యత"కు విశేష స్పందన

నార్సింగి, జనవరి 4 ప్రభాతవార్త : నార్సింగి సర్కిల్ పరిధిలోని నెక్‌నాంపూర్ డివిజన్ చింతచెట్టు సర్కిల్‌లో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు చేపట్టిన "మీ సమస్య-మా బాధ్యత" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పెద్దఎత్తున చుట్టు పక్కల కాలనీలకు చెందిన ప్రజానికి ఇక్కడికి వచ్చి తాము ఎదుర్కొంటున్న సమస్యలను బిఆర్ఎస్ నాయకుల ముందు ఏకరువు పెట్టుకున్నారు. మా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలని కాలనీల ప్రజలు కోరారు. దోమల బెడద తీవ్రంగా ఉందని, సాయంత్రం అయ్యిందంటే చాలు వేలాది దోమలు మా ఇళ్లపై గుంపులు గుంపులుగా దాడి చేస్తున్నాయని, మాట్లాడుతుంటే నోటిలోకి వెళ్తున్నాయని, తరుచూ మా కుటుంబంలో ఎవరో ఒకరు ఈ దోమల కాటు వలన విష జ్వరాలపాలవుతున్నామని నెక్‌నాంపూర్ డివిజన్ ప్రజలు పేర్కొన్నారు. అలాగే ఆనందహోమ్స్‌కు సంబంధించిన భారీ వాహనాలు రేయింబవళ్లు తేడా లేకుండా తిరుగుతుండడం వల్ల రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని, దుమ్ముధూళి విపరీతంగా పెరుగుతుందని స్థానికులు తెలిపారు. ఇక వీధి కుక్కల బాధ వర్ణనాతీతంగా ఉందని, నిత్యం ఎవరో ఒకరిని కరుస్తూనే ఉన్నాయని బాధిత ప్రజలు వాపోయారు. రోడ్ల పక్కన మెడ్‌ప్లస్ పేరుతో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ, గుర్తింపు లేని వైద్యుల, టెక్నీషియన్లతో పరీక్షలు చేసి బిపి, షుగర్ రోగాలున్నాయని ప్రజలలో ఆందోళన పెంచుతున్నారన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులన్నింటిని బిఆర్ఎస్ నాయకులు స్వీకరించారు. అనంతరం బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ, నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులు తెలుసుకునేందుకే మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున వచ్చి వారి ఇబ్బందులు మా దృష్టికి తీసుకు వచ్చారని పేర్కొన్నారు. మా దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను అధికారులకు తెలిపి, వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధన్‌రాజ్, నరేందర్, అందె లక్ష్మణ్‌రావ్, శ్రీకాంత్, కిరణ్, జైరామ్, శ్రీధర్, ఆరిఫ్, సుమనళిని, దేవిప్రియ, వెంకట్‌రాం, బాబురావ్ తదితరులు పాల్గొన్నారు.

"మీ సమస్య-మా బాధ్యత" కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

సీతాఫల్‌మండి డివిజన్‌లో పాదయాత్ర చేస్తున్న ఆదం సంతోష్‌కుమార్

సమస్యల పరిష్కారమే లక్ష్యం : అదం సంతోష్‌కుమార్

సికింద్రాబాద్, జనవరి ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి, చిలకలగూడ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ నేతృత్వంలో సంబంధిత అధికారులతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజ్, తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించి, సత్వర పరిష్కారానికి స్పష్టమైన సూచనలుచేశారు. ప్రజల ఇబ్బందులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి చేరేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరితేనే పాలనపై విశ్వాసం పెరుగుతుందని అన్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ, ప్రతి కార్యకర్త ప్రజల్లో ఉండి, పార్టీ విధానాలను విస్తృతంగా తీసుకెళ్లాలని అదం సంతోష్ కుమార్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ బలం అని, అదే ఎన్నికల్లో విజయం సాధించడానికి పునాది అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, జలందర్ రెడ్డి, జగ్గు, జాహేంగీర్, షకీల్ ఖాన్, వాహిద్దుద్దీన్, సురేష్ లాల్, అమర్‌నాథ్, చక్రం, శిల్పా, కన్హనా, బబ్లు, అనిల్, గంట రాజు సాగర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్

చిక్కడపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త) : జవహర్ నగర్ పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ఆదివారం త్యాగరాయ గానసభలోని కళా సంగీత నాట్య వేదిక మిని ఆడిటోరియం లో సంఘం సభ్యులు సమక్షంలో ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ పాల్గొని క్యాలండర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, జవహర్‌నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్,సంఘం సభ్యులు సనపూరి వెంకటేష్,పాపయ్య,కోట నిరంజన్,అలె భిక్షపతి,అనిల్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల నృత్య సంగీత అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, జనవరి 4(ప్రభాతవార్త): సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నృత్య సంగీత గురువులకు ప్రతిభా పురస్కారాలతోపాటు బాల నృత్య సంగీత పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న ప్రముఖ సాహితీవేత్త వీరభోగ వసంతరాయుడు మాట్లాడుతూ... పురస్కారాలు నృత్య గురువులకు మరింత ఉత్సాహంగా, ప్రోత్సాహకంగా ఉంటుందని చెప్పారు. మన సాంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టడానికి నృత్య గురువులు చేస్తున్న కృషిని మరువలేము అన్నారు. నేటి సమాజంలో ఆడపిల్ల అనే అంశంపై ప్రదర్శించిన నాటకం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ వ్యవస్థాపకురాలు ఉపదృష్ట అరుణ అశోక్, నృత్య సంగీత గురువులు, విష్ణుప్రియ రోజా, రేవతి, ప్రసన్న, రూప శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఫలక్‌నుమా చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

ఫలక్‌నుమా చౌరస్తాలో సిపిఎం నిరసన

చాంద్రాయణగుట్ట, జనవరి 4 ప్రభాతవార్త : వెనిజులాపై అమెరికా దాడిని నిరసిస్తూ సీపీఎం హైదారాబాద్ సౌత్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఆదివారం ఫలక్‌నుమా చౌరస్తాలో ఆ దేశ అధ్యక్షులు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ట్రంప్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.అబ్బాస్ మాట్లాడుతూ వెనిజులాలో అధికార మార్పు కోసం మధురో ప్రభుత్వాన్ని అస్థిర పరచటానికి అమెరికా ప్రయత్నిస్తుందన్నారు. అమెరికా చేసిన ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. వెనిజులా అధ్యక్షులు మధురోను, అతని సతీమణిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద దేశం అమెరికా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రపంచ శాంతికి దారి తీస్తుందన్నారు. ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకొని అమెరికాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు లక్ష్మమ్మ, ఎ.కృష్ణ, శ్రీను, స్వామి, సోమన్న, వీరన్న, గౌస్, యాదయ్య , కుమార్, అంజనేయులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం

చిక్కడపల్లి, జనవరి 4(ప్రభాతవార్త): కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే మహా క్రీడోత్సవంలో యువతీ యువకులకు గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆదివారం డివిజన్‌లోని జగదాంబ హాస్పిటల్ చౌరస్తాలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో పాల్గొనేందుకు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎ.పావని వినయ్‌కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. క్రికెట్, ,కబ్బడి,వాలీబాల్,ఖో ఖో,రన్నింగ్ క్రీడల్లో ఆసక్తి ఉన్న వారు పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను అనుసరించాలని, ఇందుకు 16 సంవత్సరాలు నిండిన పిల్లలు, మహిళలు,పురుషులు అర్హులు అని వివరించారు. ఉచిత ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి కోరారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి ప్రముఖుల నగదు బహుమతి, ప్రోత్సాహకాలు అందజేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్,డివిజన్ బిజెపి నాయకులు శ్రీకాంత్ రాజు, సత్తిరెడ్డి,ప్రకాష్ యాదవ్,మహమూద్, శ్రీనివాస్, ఆనంద్‌రావు, నీరజ్, సంపత్ యాదవ్, శేషీకుమార్, శ్రీమతి అరుణ పాల్గొన్నారు.

రజక సంఘం చార్‌మహల్ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావు

చార్మినార్, జనవరి 4 ప్రభాతవార్త : పాతబస్తీ చార్‌మహల్ రజక సంఘం నూతన చైర్మన్‌గా డి.నర్సింగ్‌రావు నియమితులయ్యారు. సీటీ కళాశాల సమీపంలోని శ్రీతాటి మైసమ్మ దేవాలయంలో ఆదివారం చార్‌మహల్ రజక సంఘం ఎన్నికలు గ్రేటర్ హైదరాబాద్ రజక సంఘం చైర్మన్ ఎం.నర్సింహ్మ ఆధ్వర్యంలో జరిగా యి.సమావేశంలో సభ్యులు కలిసి చార్‌మహల్ రజక సంఘం అధ్యక్షులుగా డి.నర్సింగ్‌రావును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా నియమితులైన నర్సింగ్‌రావు మాట్లాడుతూ చార్‌మహల్ రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చార్‌మహల్ రజక సంఘం సభ్యులు, ప్రతినిధులు కలిసి నర్సింగ్‌రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రజక సంఘం, చార్‌హల్ రజక సంఘం ప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

చార్‌మహల్ రజక సంఘం నూతన కార్యవర్గం

నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

శాస్త్ర సాంకేతికంగా ముందుకు సాగితేనే

దేశాభివృద్ధి : ఎంపి ఈటల రాజేందర్

చిక్కడపల్లి, జనవరి 4(ప్రభాతవార్త) : తెలంగాణ మనుఫ్యాక్చరర్స్, డీలర్స్, రిపేర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్ హాజరై డైరీని ఆవిష్కరించి ప్రసంగించారు. టెక్నాలజీ పేరుగుతున్నపప్పుడు కొన్ని వ్యవస్థలను నమ్ముకుని సంప్రదాయంగా బ్రతుకుతున్నా దారి వృత్తి దెబ్బతుంటున్నాయి, ఉపాది కోల్పోతున్నారని తెలిపారు. టెక్నాలజీ అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సంఘం సభ్యులు సంఘటితంగా ముందుకు సాగితే సమ్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. అదే విధంగా ఆన్లైన్లో ద్వారా లీగల్ మెట్రాలజీ డైరెక్టర్ ఆశుతోష్ అగర్వాల్ డైరీని ఆవిష్కరించి పలు సూచనలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు రబ్బానీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి ఏవీ ప్రసాద్, పాధ్యక్షుడు ఎస్. గిరిధర్ రావు, కోశాధికారి తోట నరేశ్,సంయుక్త కార్యదర్శి అజిత్ గుప్తా, సంయుక్త కోశాధికారి మహమ్మద్ అహ్మద్ ఆలీ, పీఆర్ ఓ జనార్దన్ గుప్తా, ఈసీ మెంబర్స్ రాఘవ, ఆంధ్రప్రదేశ్ అస్సోయేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అప్పరావు, సాంబశివరావు తదితరలు పాల్గొన్నారు.

అచ్యుతకాలనీలో మద్యం దుకాణం పెట్టవద్దు

మద్యం దుకాణం పెట్టవద్దని ఆందోళన చేస్తున్న స్థానికులు

జూబ్లీహిల్స్, జనవరి 4, ప్రభాతవార్త : బంజారాహిల్స్‌లోని అచ్యుత కాలనీలో మద్యం దుకాణం పెట్టవద్దంటూ స్థానికులు ఆదివారం పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. జహీరానగర్ కూడలిలో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. బంజారాహిల్స్ రోడ్ నంబరు 10లోని అచ్యుత కాలనీలో మద్యం దుకాణం ఏర్పాటుచేయడానికి దుకాణదారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే కాలనీలో మద్యం దుకాణం పెట్టడాన్ని జహీరానగర్, గౌరిశంకర్‌కాలనీ, అచ్యుత కాలనీ వాసులంతా వ్యతిరేకించారు. స్థానికులు పెద్దఎత్తున జహీరానగర్ కూడలికి చేరుకొని ఆందోళనకు దిగారు. రోడ్డుపై ప్లకార్డులు పట్టుకొని దాదాపు గంటకుపైగా ఆందోళ నిర్వహించారు. దీంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. మద్యం దుకాణాన్ని ఇక్కడి నుంచి తొలగించాలని వారంతా డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో వీరంతా ఇక్కడ ఆందోళన చేపట్టారు. అధికారులు వెంటనే ఈ విషయంపై నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు.

బాలల వికాసానికి సాహిత్యం దోహదం

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు నరసింహారెడ్డి

స్వానీ అక్షరస్వరాలును ఆవిష్కరిస్తున్న నరసింహారెడ్డి తదితరులు

రవీంద్రభారతి, జనవరి 4 ప్రభాతవార్త : బాలల వికాసానికి సాహిత్యం, బాల సాహిత్య పుస్తకాలు ఎంతగానో తోడ్పడుతాయని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఎంవివిటి ఆసీస్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆసీస్ సాహిత్య సమాజసేవా ట్రస్టు సాహితీ వీణా కుసుమాల సమూహ 3వ వార్షికోత్సవ సంబరాలను పురస్కరించుకొని వైభవంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. ఏనుగు నరసింహారెడ్డి విశిష్ట అతిథులు తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. ఎన్.బాలాచారి, సాధనాల స్వామినాయుడు, రాధశ్రీ, గంటా మనోహర్‌రెడ్డి ఆశిష్, రామకృష్ణ చంద్రమౌళి, దీపక్, అంజనీకుమారి, కాంతికృష్ణ, భవాని కృష్ణమూర్తి, అక్షరయాన్, పివిఎం.పవన్, కార్తీక్, రామలక్ష్మి తదితరులతో కలిసి ప్రముఖ రచయిత్రి, కవయిత్రి సత్యవీణ రచించిన బాలసాహిత్యం స్వానీ అక్షరస్వరాలు పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బాలల కోసం ఇటువంటి బాలసాహిత్య పుస్తకాలు మరిన్ని రావాల్సిన అవసరముందని, మంచి పుస్తకాన్ని తీసుకొచ్చిన రచయిత్రి సత్యవీణను ఎంతగా అభినందించారు. బాలల సాహిత్యం మరింత పురోభివృద్ధి చెందించాలని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నారు.

వంశీ స్వర్ణోత్సవ ప్రచురణ పూర్ణిమ నవలపై సమీక్ష

చిక్కడపల్లి జనవరి 4(ప్రభాతవార్త) : వంశీసుధా రామరాజు విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో ప్రముఖరచయిత్రి తురగా(మోచర్ల) జయశ్యామల రచన వంశీ స్వర్ణోత్సవ 28 వ ప్రచురణ పూర్ణిమ నవలపై సమీక్ష ఏడవ తేదీన చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో వంశీ సంస్థల వ్యవస్థాపకులు, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో జరుగనుంది. ప్రముఖపాత్రికేయులు జి.వల్లీశ్వర్ అధ్యక్షతన జరిగే ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్.గోపి హాజరై ప్రసంగిస్తారు. ప్రధాన వక్తలుగా సాహితి సామ్రాజ్ఞి అత్తలూరి విజయలక్ష్మి, జెవి పబ్లికేషన్స్ అధినేత్రి జ్యోతి వలబోజు, వంశీ మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి తదితరులు పాల్గొంటారు.

సందస్ ఖేల్ మహోత్సవ్ నమోదు కార్యక్రమం ప్రారంభం

జూబ్లీహిల్స్, జనవరి 4, ప్రభాతవార్త : ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ 2025-26 పోటీలకు సంబంధించి ఆదివారం ఫిల్మ్‌నగర్‌లో రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. బీజేపీ డివిజన్ ఇంఛార్జి గుంటి ఆనంద్‌సాగర్, మంజలి నర్సింహారావుల ఆధ్వర్యంలో ఫిల్మ్‌నగర్ గౌతం నగర్ చౌరస్తాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ సీనియర్ నాయకులు, జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యక్రమంలో ఫిల్మ్‌నగర్ 18 బస్తీల యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రికెట్, ఖో ఖో, 100 మీటర్ల పరుగు, వాలీబాల్, కబడ్డీ పోటీలు ఈ సంసద్ ఖేల్ మహోత్సవ్‌లో నిర్వహిస్తున్నట్లు తెల

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

వెనిజులాపై దాడిని ఖండిస్తున్నాం

సిఐటియు మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్

నిజాంపేట, జనవరి 4 ప్రభాతవార్త : వెనిజులాపై అమెరికా దాడులను వెంటనే నిలిపి వేయాలని, అధ్యక్షుడు మధురో, భార్య అరెస్టులపై తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ అన్నారు. ఆది వారం నిజాంపేట్ భవన నిర్మాణ కార్మికుల అడ్డ దగ్గర సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ దక్షి ణ అమెరికా వెనిజులా దేశ సార్వభౌమాధికార నియమాలను ఉల్లం ఘిస్తూ వైమానిక దాడులకు పాల్పడి, వెనిజులా దేశ అధ్యక్షుడుని కోలాస్ మధురో, భార్య సిలియా ఫ్లోరెస్‌లను అరెస్టు చేయడాన్ని సిఐటియు ఖండి స్తుందన్నారు. వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివే యాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులే ఇవి అని, ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవన్నారు. అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గమైన అరెస్టులను వెంటనే ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు పి.స్వామి సిఐటియు నాయకులు నరసింహా, రాము, దత్తు, శ్రీకాంతు, శ్రీధర్, బాబు, కుమార్, మాణిక్యం, స్వామి, తిరుపతి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాద వితరణ కమిటీ కన్వీనర్‌గా బచ్చు మహేష్‌గుప్త



మహేష్ గుప్తను సన్మానిస్తున్న సంఘం నాయకులు

సైదాబాద్, జనవరి 4 ప్రభాతవార్త: చంపాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ కమిటీ కన్వీనర్‌గా బచ్చు మహేష్‌గుప్తను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సహకారంతో ప్రతి అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్నప్రసాద వితరణ కమిటీ కన్వీనర్‌గా ఎన్నికైన బచ్చు మహేష్‌గుప్తకు ఈ సందర్భంగా పలు వురు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్త, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గందె సురేష్‌గుప్త, ప్రధాన కార్య దర్శి బిల్లకంటి కిరణ్‌కుమార్‌గుప్త, కోశాధికారి వనపర్తి బద్రీనాథ్‌గుప్త ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు

కంటోన్మెంట్, జనవరి 4ప్రభాతవార్త: ఆర్టీసీ రిటైర్డ్‌ఎంప్లాయిస్ యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం సికింద్రాబాద్ జెబిఎస్ సమీపంలోని పికెట్‌గార్డెన్‌లో ఆవిష్కరించారు. కార్య క్రమంలో అధ్యక్షులు కె.ఎం.ఎస్.రెడ్డి, కార్యదర్శి ఎం.కిషోర్, కోశాధికారి కె.దుర్గయ్య, ఉపాధ్యక్షులు సుధాకర్, నాగరాజు, లీగల్ అడ్వైజర్ జి.సూర్య ప్రసాద్, కార్యదర్శిలు ఇప్పల రాములు, పి.రమేశ్, దుర్గాబాయ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

కంటోన్మెంట్, జనవరి 4 ప్రభాతవార్త: నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు, అభి మానులు ఆదివారం పికెట్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్‌కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు శేఖర్ ముదిరాజ్, సంతోష్‌యాదవ్, డి.బాబురావ్, నాగేశ్‌యాదవ్, అజయ్, గణేష్ దేవాల యం చైర్మన్ ప్రభాకర్ యాదవ్, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యే శ్రీగణేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫాస్టర్లకు చెక్కులె అందజేత...

అడ్డగుట్ట, జనవరి 4 ప్రభాతవార్త: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్లు కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం అందజేసిన చెక్కులను ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ చేతుల మీదుగా ఆయా చర్చిల ఫాస్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్చీల ఫాస్టర్లు,కాంగ్రెస్‌కార్యకర్తలు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు

కంటోన్మెంట్, జనవరి 4 ప్రభాతవార్త: సికింద్రాబాద్ కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను కంటో న్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, బోర్డు సిఈఓ అరవింద్ కుమార్ ద్వివేది, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు పాల్గొని ముగ్గుల పోటీలు ప్రారంభించారు.

అయ్యప్ప మాలతో శబరిమలకు ఎమ్మెల్యే తలసాని

అడ్డగుట్ట, జనవరి 4 ప్రభాతవార్త: మాజీ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తలసాని శ్రీనివాస్‌యాదవ్ అయ్యప్పస్వామి మాలధరించి శబరి మలకు వెళ్లారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో చంద్రమౌళి గురుస్వామి చేతులమీదుగా ఎమ్మెల్యే తలసాని అయ్యప్ప స్వామి మాల ధరించి ఇరుముడి పూజ నిర్వహించారు. తలపై ఇరుముడి పెట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనం కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్ళారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటఫ్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు గజ్జెల నాగేశ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మాల ధరించి శబరిమలకు వెళ్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

గౌడ్ బిసిల సాధన సంవత్సరంగా పోరాటాలు

బిసి పోలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్



గౌడ ఐక్యసాధన సమితి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బాలగోని బాలరాజ్‌గౌడ్, అంబాల నారాయణగౌడ్

హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త : గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం చిక్కడపల్లిలోని బిసి పోలిటి కల్ ఫ్రంట్ కేంద్ర కార్యలయంలో జరిగింది. ఈ నూతన క్యాలెండర్‌ను బిసి పోలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజ్‌గౌడ్ ఆవిష్కరించారు. గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్,గౌడ ఐక్య సాధన సమితి,బిసి పోలి టికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులతో కలిసి ఈ క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. ఈ ఏడాదిని గౌడ్ క్యాలెం డర్ ఆఫ్ ది ఇయర్‌గా సర్దార్ సర్వాయి పాపన్న పుస్తక రచయిత స్వర్గీయ కొంపెల్లి వెంకట్‌గౌడ్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా బాలగోని బాలరాజ్ గౌడ్, అంబాల నారాయణగౌడ్ మాట్లాడుతూ గౌడ్ బిసిల హక్కుల సాధన సంవత్సరంగా ముందుకు పోయే విధంగా పోరాట రూపాలను రూపొందించి కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్నగౌడ్, గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టే విజయ కుమార్‌గౌడ్, బిసి పోలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ సూగూరి దురయ్యగౌడ్, బిసి జేఏసి చైర్మన్ కోల జనార్ధన్‌గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ఉపా ధ్యక్షులు బత్తిని మురహరిగౌడ్,గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం నారాయణ గౌడ్, ప్రచార కమిటి కార్యదర్శి డాక్టర్ జువ్వాజీ అంజయ్యగౌడ్, బిసి పోలిటికల్ ఫ్రంట్ కన్వీనర్ బైరు శేకర్ సింగం నగేష్‌గౌడ్,గాలి సత్యనారాయణ, గౌడ కుల హక్కుల పోరాట కమిటీ జాతీయ అధ్య క్షులు నక్క కృష్ణగౌడ్, అయిలయ్యగౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శులు పొడిశెట్టి వెంకన్న, ఈశ్వరయ్యగౌడ్, కొండూరి దత్తుగౌడ్, నుర్వి భాస్కర్ గౌడ్, నక్క శ్రీనివాస్‌గౌడ్, హర్షవర్ధన్‌గౌడ్,తండ రమేష్‌గౌడ్, పల్లే వెంకటేశ్‌గౌడ్, పాల ఓంకర్‌గౌడ్, అశోక్‌గౌడ్, పాశం రవిగౌడ్, ముత్యం ముఖేష్‌గౌడ్, శివకుమార్‌గౌడ్, కరుణాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వడ్డమూరి కృష్ణస్వరూప్ తదితరులు

బార్ కౌన్సిల్ సభ్యుడిగా అశోక్‌కుమార్‌ను గెలిపించాలి

సైఫాబాద్, జనవరి 4 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్య లుగా పోటిచేస్తున్న అశోక్‌కుమార్‌ను గెలిపించాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ ఫోరం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగిం దని ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.దశకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫోరం జాతీయ చైర్మన్, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. భారతీయ న్యాయ వ్యవస్థలో నేటికి కుల వర్ణన వివక్షత పనిచేయడం అత్యంత దారుణమన్నారు. న్యాయవ్యవస్థలో ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్ల పట్ల వివక్షత, అణివివేత కొనసాగుతుందని ఆయన ఆరోపించారు. న్యాయ విభాగంలో ప్రభుత్వ పరంగా ఎస్సీ, ఎస్టీలకు చెందాల్సిన పలు జ్యుడిషియల్ ఆఫీసర్ పోస్టులు, జడ్జిల పోస్టులు దక్కనీయకుండా అధిపత్య వర్గం అడ్డుకుంటున్నదని ఆరోపించారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యాకాండలకు బలవుతున్న వారిలో ఎక్కువ మంది ఎసీ , ఎస్టీ న్యాయవాదులేనని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్వకేట్ యాక్ట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఆయన సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఎస్సీ, ఎస్టీ జూనియర్ న్యాయవాదులకు నెలకు 10 వేల రూపాయలు ఇవ్వాలని, వీరికి ప్రత్యేకంగా సదుపాయాలు కల్పించాలని, ఆరోగ్య బీమా, హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు న్యాయవాదులతోపాటు చీఫ్ అడ్వైయిజర్ డా.బి.ఎల్.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి ఆనందం కార్యక్రమం

ముషీరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:

ఇందిరాపార్కులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ రాక్ గార్డెన్‌లో సాయి ఆనందం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయి భక్తులైన మర్రి చెన్నారెడ్డి సతీమణి మర్రి సావిత్రమ్మ 101జయంతి సందర్భంగా సీఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మర్రి చెన్నారెడ్డి, సావిత్రమ్మల మనుమడు కే.కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ భగవాన్ సత్యసాయిబాబా సందేశాలను (లవ్ ఆల్, సర్వ్‌ఆల్, హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్) ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపచేయటంతో పాటు సాయి భక్తులు అంకిత భావంతో చేస్తున్న సేవలను కొనియాడారు. భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా యువతతో పాటు అన్ని వయసుల సాయి భక్తులు ఎంతో ఉత్సాహంతో చూపిన సేవా దృక్పథం ఎంతో అభినందనీయమని కొనియాడారు. గత అనేక శతాబ్దాలుగా తన అమ్మమ్మ, తాతయ్యలు స్వామి సేవా కార్యక్రమాలతో సన్నిహితంగా ముడిపడి ఉన్నారని, వారి జ్ఞాపకార్థం సాయి ఆనందం కార్యక్రమం నిర్వహించటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం, ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఐ.జి. దొర, పి.వి. సుబ్రహ్మణ్యం, మీనాక్షిదేవి, వాసుదేవరావు మరియు సాయి భక్తులు పాల్గొని, వారి వారి అనుభవాలను తెలియచేశారు.

క్యాన్సర్ ఆసుపత్రి వద్ద దుప్పట్ల పంపిణీ

జూబ్లీహిల్స్, జనవరి 4, ప్రభాతవార్త :

బంజారాహిల్స్‌లోని క్యాన్సర్ ఆసుపత్రి వద్ద బీజేపీ రాష్ట్ర కన్వీనర్ సుమీరన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. క్యాన్సర్ ఆసుపత్రి వద్ద ఉండే నిరాశ్రయులకు, రోగుల కోసం వచ్చే సహాయకులు చలి నేపథ్యంలో పడుతున్న ఇబ్బందులను గమనించి సుమీరన్ ఆయా దుప్పట్లను అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు ఖైరతాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డితో కలిసి వాటిని పంపిణీ చేశారు. అంబేడ్కర్‌నగర్ బస్తీలో సైతం బస్తీవాసులకు దుప్పట్లను అందించారు. ఈ సందర్భంగా చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ చలికాలంలో ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి సుమీరన్ దుప్పట్లు పంపిణీ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆయన కొనియాడారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మల్కా యసస్వీ, వెంకటేశ్వరరావు తదితరులు

మున్నూరు కాపుల సంక్షేమానికి కృషి

మణికొండ వెంకటేశ్వరరావు

తార్నాక, జనవరి 4 ప్రభాతవార్త : మున్నూరు కాపు కులస్తుల సంక్షేమం అభివృద్ధికి కాచిగూడ మున్నూరు కాపు మహాసభ ఎంతో కృషి చేస్తుందని అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు ప్రముఖ పారిశ్రామికవేత్త నిమ్మశంకర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈవో మల్కా యశస్వి పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం లాలాపేట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెం డర్‌ను వారు ఆదివారం లాలాపేట్ కార్తిక్ గార్డెన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులస్తులందరూ ఐక్యంగా ఉండి తమ సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. లాలాపేట మున్నూరు కాపు సంఘం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం లాలాపేట్ అధ్యక్షులు చిలుక ఆర్. శ్రీనివాసులు, కార్యదర్శి మీసాల శ్రీనివాస్, కోశాధికారి కొండమడుగు నాగరాజు, సలహాదారులు గుండం పాండురంగం పొట్ల చెరువు ముత్యాలు, ఉపాధ్యక్షులు చిలుకూరి వెంకట్రావు, సేవెల్లి వెంకటేష్, చింతల కృష్ణస్వామి, ఘర్ష మోహన్, మాద ప్రమోద్ కుమార్, కార్యదర్శులు చెలిమెల రాజు, పార్వతీ పరమేష్, సప్పడి వెంకటేష్, ఆకుల లక్ష్మీనారాయణ, లీగల్ అడ్వైజర్ వంగ వెంకట్ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మీసాల ప్రకాష్ రావు, చిలుక సంతోష్ కుమార్, తోట కార్తీక్ చక్రవర్తి, మీసాల శ్రీనివాస్, గుండం చంద్రకుమార్, మంత సంతోష్, వంగాల సురేష్, ముత్యాల రాజకుమార్, పార్వతీ రాము,లక్కాకుల రమేష్, కాశ సంతోష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రముఖ ప్రొఫెసర్ నరసింహారెడ్డి మృతి

హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేసిన ప్రొఫెసర్ ముప్పా నరసింహారెడ్డి ఆదివారం ఒక ప్రైవేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల గ్రామనికి చెందిన ఆయన 1941 జనవరి 17వ తేదీన జన్మించారు. ఆయనకు భార్య ఎం.భారతి, కుమార్తె ఎం.అర్చితారెడ్డి, అల్లుడు ఐఎఎస్ అధికారి ఎం.గోపాల్‌రెడ్డి ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆయన మూడు దశాబ్దాలపాటు లెక్చరర్‌గా, రీడర్‌గా, ప్రొఫెసర్‌గా అక్కడే పనిచేశారు. ఆయన జ్ఞానం, మార్గదర్శకత్వం, ఆనేక జీవితాలను ప్రభావితం చేశాయి. జ్ఞానం, సేవ, విలువలతో నిర్మితమైన నరసింహారెడ్డి వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు

డ్రైనేజీ సమస్య పరిష్కారం

సికింద్రాబాద్, జనవరి ప్రభాతవార్త: బన్సీలాల్‌పేట్ డివిజన్ పద్మారావు నగర్‌లో కొంతకాలంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యను ఎట్టకేలకు అధికారులు పరిష్కరించారు. కొన్ని రోజుల కిందట కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి డ్రైనేజీ సమస్యను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అధికారులతో అప్పటికప్పుడు చర్చించి సమస్య లను పరిష్కరించాల్సిందిగా సూచించారు. స్పందించిన అధికారులు ఆదివారం ఇక్కడి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. మురికి కాలువగా మారిన డ్రైనేజీ సమస్యను పరిష్కరించే దిశగా పనులు చేస్తున్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తున్న జలమండలి సిబ్బంది

కాలనీలో పర్యటిస్తున్న బండి రమేష్

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 4, ప్రభాతవార్త : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి ఇన్ చార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కెపిహెచ్‌బి కాలనీ డివిజన్ పరిధిలోని గోపాల్‌నగర్‌లో ఆదివారం స్థానికుల ఆహ్వానం మేరకు సమస్యలపై ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యంగా కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు కాలనీ పరిధిలో ఉన్న దాదాపు 80 శాతం పార్కు స్థలాలు కబ్జా అయ్యాయని ప్రజలు బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే హైడ్రా ఇన్స్పెక్టర్ తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా లేఅవుట్ పరిధిలోని పార్కు స్థలాలు అన్నింటిలో ఆక్రమణలను తొలగించి ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించాలని బండి రమేష్ హైడ్రా అధికారులకు సూచించారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు, వీధిదీపాలు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అనంతరం కెపిహెచ్‌బి కాలనీ రమ్య గ్రౌండ్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలకు బండి రమేష్ బహుమతులు ప్రధాన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై దృష్టి సారించాలి : కార్పొరేటర్ దొడ్ల

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, జనవరి 4, ప్రభాతవార్త : సంక్షేమ సంఘాల ప్రతినిధులు సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించాలని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోని వెంకటపాపయ్యనగర్ కాలనీ కమిటీ కార్యాలయంలో ఆదివారం నిర్వ హించిన వెంకటపాపయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివి జన్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్య క్రమంలో నాయకులు సమ్మారెడ్డి, జూపల్లి జనార్దన్‌రావు, ఆర్. నాగేశ్వర రావు, దేవేందర్, జీవన్‌రెడ్డి, రాందాస్‌గౌడ్, వెంకటస్వామిగౌడ్, మహేందర్ రావు, దయాకర్, రాంచందర్ రెడ్డి, సత్యం రావు, ఎస్.కిషన్, ఎల్లయ్య, రమేష్, నరసింహా, విక్కీ, అశోక్ రావు, రఘు వంశీ పాల్గొన్నారు.

ఘనంగా మండల పూజ మహోత్సవాలు

నిజాంపేట్, జనవరి 4, ప్రభాతవార్త : ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో లలితా పరమేశ్వరి సమేత మహామృత్యుంజయేశ్వర, స్కంద సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయ మం డల పూజ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, ఆలయ కమిటీ ముఖ్య సభ్యులు, మాజీ మేయర్ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

తార్నాక, జనవరి 4 ప్రభాతవార్త: తార్నాక, తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపేట్ శ్రీపురి కాలనీలో అపోలో ఆసుపత్రి సౌజన్యంతో కాంగ్రెస్ మాజీ సికిద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్‌యాదవ్ ఆధ్వర్యంలో లాలా పేట్ సిరిపురి కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ అదం సంతోష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ, పేదలు, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. వైద్యశిబిరంలో అపోలో ఆసుపత్రికిచెందిన నిపుణ వైద్యులు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ శిబిరాన్ని వినియోగించుకుని సేవలు పొందారు. ఈ కార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కిషోర్‌యాదవ్‌ను అదం సంతోష్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిరిపురి కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, కోశాధికారి సంతోష్, సెక్రటరీ నాగిరెడ్డి, శివరాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బ్రహ్మజీ, రామ్ లాల్, సురేష్ లాల్, లక్ష్మి, అమర్ నాథ్, అన్వర్, ప్రవీణ్ లాల్, కిరణ్, జాక్రి, రాజు, శివ లాల్, రాకేష్, సుభాష్, విశాల్ అనిరుధ్, శ్రీకాంత్ గౌడ్, సూర్య, కన్నా పాల్గొన్నారు.

అడ్డగుట్టలో క్రీడాకారుల ఎంపిక

కంటోన్మెంట్, జనవరి 4 ప్రభాతవార్త: ప్రధాన మంతి సంసద్ ఖేల్ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన క్రీడోత్సవ కార్యక్రమంలో క్రీడాకారుల ఎంపికకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి బండారు విజయ లక్ష్మి, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్యల ఆధ్వర్యంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి, మేకల సారంగపాని, శారధ మల్లేశ్, మద్దెర్ల శ్యాంసుందర్‌లు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు దోహదం

మాజీ ఎన్‌డిఎమ్‌ఏ ఉపాధ్యక్షుడు, బిజెపి నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి

బేగంపేట, జనవరి 4, ప్రభాతవార్త : యువత వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల ద్వారా తమ లోని ప్రతిభను వెలికితీయాలనే ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచన ఎంతో ప్రశంసనీయమని మాజీ ఎన్‌డి

నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలపై చర్యలు తీసుకొండి

-ఘట్‌కేసర్ డిసి వాణికి బిజెపి మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఫిర్యాదు

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ అల్లూరి వాణీకి ఫిర్యాదు చేశారు. కొందరు భవన నిర్మాణ నియామవళిని ఉల్ల ఘించి ఇష్టాను సారంగా కట్టడాలు చేస్తుండటంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతుందని అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు చేపట్టి చట్టవిరుద్ధ నిర్మాణాలను అరిక ట్టాలని ఆయన కోరారు. ఘట్‌కేసర్ డివిజన్ పరిధిలోని ఘట్‌కేసర్ రెవెన్యూ సర్వేనంబర్లు 238, 240, 241 లలోరి బఫర్‌జోన్ ప్రాం తంలో అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు.

సర్వే నంబర్లు 181 నుంచి 192, 221 లలో వందల సంఖ్యలో నిబంధనలకు విరుద్ధంగా సెట్‌బ్యాక్ లేకుండా ప్రజలకు భద్రతారాహితంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొ న్నారు. సర్వేనంబర్లు 244, 245, 288లలోని దత్తాత్రేయనగర్, ఎదులాబాద్ మెయిన్‌రోడ్డులో అనుమతులకు మించి భవన నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు.

ఎదులాబాద్ డివిజన్ ఎదులాబాద్ రెవెన్యూ సర్వేనంబర్లు 1155 నుంచి 1164 వరకు ఉన్న భూముల్లో ఘణాపూర్ సమీపంలోని లక్ష్మీనారాయణచెరువును కొందరు ఆక్రమిస్తూ వాల్టా చట్టానికి విరుద్ధంగా క్రికెట్ మైదానం ఏర్పాటు చేస్తున్నారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మహిపాల్‌రెడ్డి డీసీ వాణికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రేఖ, మీనాక్షి

తల్లి, కూతుళ్ల అదృశ్యం

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాత వార్త: భర్తతో గొడవపడి తన కుమార్తెను వెంటపెట్టుకొని ఓమహిళ వెళ్లిపోయిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ డివిజన్ శివారెడ్డిగూడలో రమేశ్ తన భార్య రేఖ, కుమార్తె మీనాక్షిలతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఇంట్లో భార్యాభర్తలకు మాటామాటా పెరిగి గొడవ జరుగడంతో భార్య రేఖ తన కుమార్తె మీనాక్షిని తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది. రమేశ్ భార్య, కుమార్తె కోసం అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన రేఖ ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు ఉంటుందని, చిన్నారి మీనాక్షి 3 అడుగుల 1 అంగుళం ఉంటా రని, ఇద్దరు కూడా తెలుపు వర్ణంలో ఉంటారని, గులాబీ రంగు స్వెట్టర్స్ ధరించి ఉన్నారని తెలిపారు. ఈమేరకు మహిళ, బాలికల మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభా కర్‌రెడ్డి తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

షాబాద్, జనవరి 4, ప్రభతవార్త : రక్తదానం ప్రాణదానంతో సమానమని మాజీ ఎంపీటీసీ బంగరంపల్లి వనితవెంకటేష్ అన్నారు. శనివారం ఆమె పుట్టినరోజును పురస్కరించుకొని మండల పరిధిలోని కుర్వగూడలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సం చర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తదానం చేసిన వారు ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. అత్యవసర సమయంలో రక్తం అం చక ఎంతో మంది మృతిచెందుతున్నారని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒక సారి రక్తదానం చేయాలన్నారు. ఈ శిబిరంలో 23 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతీ ఇఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

హలో కామ్రేడ్ చలో ఖమ్మం

ఇంటికో మనిషి ఊరికో బండి ఖమ్మం రండి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పిలుపు

షాబాద్, జనవరి 4, ప్రభతవార్త : ఈ నెల జనవరి 18న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని, కార్మిక వర్గం కష్టజీవులు చలో ఖమ్మం కార్యక్రమానికి రావాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి పిలుపు ఇచ్చారు. ఆదివారం షాబాద్ మండల కేంద్రానికి చేరుకున్న సిపిఐ జీపు జాత వివిధ గ్రామాల్లో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం అధ్యక్షతన పర్యటన జరిగింది. జీపు జాత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి రామస్వామి హాజరై మాట్లాడుతూ.. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో జనవరి 18న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య, పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి నిజం సర్కారులకూలదోసి ప్రజాస్వామ్య పరిపాలన కోసం అశువులు బాపిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని తెలిపారు. బాంచను దొర, నీ కాళ్లు మొక్కుతా అని పిలిచే కాలము నుండి తలెత్తుకొని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అన్నారు. జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలకు ప్రజా పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం వహించి నిర్వహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రబులింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ షాబాద్ మండల పార్టీ కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం మాజీ మండల పార్టీ కార్యదర్శి నక్క జంగయ్య ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, బికేఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మన్మరి వార్డు మెంబర్ వెంకటేష్ ఆనందం రుక్కయ్య సహాయ కార్యదర్శి నరసింహులు సహాయ కార్యదర్శి రాములు పాండు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల, జనవరి 4, ప్రభాతవార్త: శంకర్‌పల్లి తహసీల్దార్ కార్యాలయానికి అవినీతి చెద పట్టుకుంది. సిబ్బందికి పైసలిస్తే తప్ప ఏ పనీ చేయడం లేదని స్థానికులు మండిపడు తున్నారు. ప్రతి పనికి ఓ రేటు నిర్దేశించారని చెబుతున్నారు. సాధారణ ధృవీకరణ పత్రాల నుంచి భూముల సర్వే వరకు చెయ్య తడపనిదే పని కావడం లేదని పలువురు వాపోతున్నారు. ఇక ముఖ్యమైన ఫైళ్లు నెలల తరబడి పేరుకు పోతున్నాయి. బడాబాబుల నుంచి సిఫార్సులు రాగానే వారికి సంబంధించిన వారి పనులు వేగంగా పూర్తి చేసి పంపించి వేస్తున్నారని, అదే సామాన్యుల పనుల విషయానికొచ్చేసరికి ఏదో ఒక కొర్రీ పెడుతున్నారని బాధితులు చెబుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా ఇటీవల బాధితులు ధర్నా కూడా చేపట్టారు. ల్యాండ్ పుల్లింగ్‌లో తాము కోల్పోయిన మొకిల మొకిలతాండ భూములకు సంబంధించిన ప్లాట్ల కేటాయింపులో రెవెన్యూ అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తు మోకిల తాండ, పొన్నగుట్ట తాండ వాసులు శంకర్ పల్లి తహసీల్దారు కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. మోకిలా గ్రామం సర్వేనెంబర్ 96లో తమకు వారసత్వంగా 5 ఎకరాల 02 గుంటల భూములకు గాను ఎకరానికి 750 గజాల స్థలాన్ని మొదటి ఫేజ్ ల్యాండ్ పుల్లింగ్‌లో ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని వాపోయారు. మూడు సంవత్సరాలుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకున్న నాథుడు లేడని ధర్నాలో వాపోయారు. ఒకరికి రావాల్సిన ప్లాట్‌లను మరొకరికి కేటాయించి, అసలు లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రాథమిక విచారణ ప్రకారం ఈ భూమిని కేటాయించమని ఆదేశించామని, తర్వాత ఎవరు అసలు లబ్ధిదారులో గుర్తించి వారికి కేటాయిస్తామని ఎమ్మార్వో సురేందర్ చెబుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో కీలక సిబ్బంది కొందరు బయట దళారులతో మాట్లాడుకుని వారి ద్వారా పనులు పూర్తి చేసి తమకు రావాల్సింది తీసుకుంటున్నారే విమర్శలు ఉన్నాయి. ఇక రియల్ ఎస్టేట్ పనులైతే రెవెన్యూ విభాగంలో కీలకమైన వ్యక్తులు దళారులతో మొత్తం కథ నడిపించేస్తున్నారు. మండల మున్సిపల్ లోని మోకిలా, సింగపురంలో రియల్ ఎస్టేట్ సంస్థలు నిర్మిస్తున్న వెంచర్, విల్లాలు బఫర్ జోన్‌లోని నాలాకు ఆనుకుని ఉన్నా నాలా కన్వెన్షన్ ఎలా అయింది.. అనుమతులు ఇలా ఇచ్చారనే ఆరోపణలు వచ్చాయి. ఇటువంటి వాటికి అనుమతులు ఎలా ఇస్తున్నారు..? మరి సామాన్యులమైన తమ పనులు ఎందుకు చేయడం లేదని నిలదీస్తున్నారు. ఇక శంకర్‌పల్లి తహసిల్దార్ ఆఫీస్ పరిధిలో జీవో 111 నిబంధనలు అతిక్రమించి భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని విమర్శలు, ఆరోపణలు వచ్చాయి. తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న కీలక ఉద్యోగి ఒకరు ఆయా పనులకు ఓ రేటు పెట్టి బేరాలు ఆడుతూ పైసలు ఇచ్చిన వారికి పనులు చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఇక ఆ కీలక ఉద్యోగి అయితే రియల్ ఎస్టేట్ వాళ్ల పనులు దగ్గర ఉండి మరీ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇచ్చిన వారికి పనులు చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఇక ఆ కీలక ఉద్యోగి అయితే రియల్ ఎస్టేట్ వాళ్ల పనులు దగ్గర ఉండి మరీ చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నాడనే విమర్శలు వస్తున్నాయి.

కొన్ని రోజుల కిందట ఒక రైతు రిజిస్ట్రేషన్ కోసం రాగా అతని దగ్గర ఎమ్మార్వో పేరుతో ఒకరు డబ్బులు డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ చేయాలనుకునే భూమిపై రుణం ఉందని క్లియర్ అయినట్లు ఆ బ్యాంకు నుంచి సర్టిఫికెట్ తీసుకురావాలని చెప్పారు. అయితే రుణం మొత్తం క్లియర్ చేశానని ఆన్‌లైన్‌లో కూడా చూపించి ఎంత ప్రాధేయపడినప్పటికీ పట్టించుకోలేదు. రిజిస్ట్రేషన్ కావాలంటే అడిగిన డబ్బు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏం చేయాలో తెలియని బాధిత రైతు మండలానికి చెందిన ఓ పార్టీ అధ్యక్షుడికి ఫోన్ చేసి జరిగిన విషయం ఫిర్యాదు చేశాడు.

రైతులతో మాట్లాడుతున్న ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సిఎం దృష్టికి గ్రీన్‌ఫీల్డు రోడ్డు భూనిర్వాసితుల డిమాండ్లు

ఆమనగల్లు, జనవరి 4, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి, కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డిని కలుసుకున్నారు. ఆమనగల్లు మండలం కోనాపూర్, ఆకుతోటపల్లి కడ్తాల మండలం ముద్విన్, ఎక్వాయిపల్లి, మర్రిపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఎంపి మల్లురవి నివాసంలో వారిని కలుసుకుని గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణంతో కోల్పోతున్న భూములు, తలెత్తే నష్టం గురించి వివరించారు. గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణంలో రైతుల నుండి ఎదురవుతున్న సమస్య, పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈసం దర్భంగా రైతులు తమ ప్రధాన డిమాండ్లను ఎంపి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈమేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణంతో రైతులకు జరుగుతున్న నష్టం గురించి శనివారం రాత్రి సిఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలుసుకుని ఆయన దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులు చేస్తున్న డిమాండ్లను వివరించామని దానిపై సుధీర్ఘంగా చర్చించామని ఎమ్మెల్యే కసిరెడ్డి తెలిపారు. రైతులు అధైర్య పడకూడదని ఇదే విషయంపై మరొక్కసారి ముఖ్యమంత్రిని కలుసుకుని రైతుల డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్‌గౌడ్, ఎక్వాయిపల్లి సర్పంచు పాలకూర్ల కరుణాకర్‌గౌడ్, మర్రిపల్లి సర్పంచు ఈర్లపల్లి రవి, కాంగ్రేస్ నాయకులు గుర్రం కేశవులు, మదుసూధన్‌రెడ్డి, రచ్చ శ్రీరాములు, సుమన్, హరీష్, మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరేష్, రైతులు తదితరులు ఉన్నారు.

సిఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

సిఎం సహాయనిధితో పేదలకు మేలు: వజ్రేశ్

ఘట్‌కేసర్, జనవరి 4, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా పేదలకు వైద్య ఖర్చులు అందుతాయని మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన సూర్యదేవ్ మోరేకి ఆదివారం సీఎం సహాయనిధి రూ.55వేల చెక్కును ఆయన అందజేశారు. ఘట్‌కేసర్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోడుప్పల్‌లోని వజ్రేశ్‌యాదవ్ నివాసానికి వచ్చి శాలువాతో సన్మానించారు. సూర్యదేవ్ మోరే అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా వైద్యఖర్చులు అధికం కావడంతో సీఎం సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నాడు. ఈమేరకు సీఎం ఆర్ ఎఫ్ నుంచి రూ.55 వేలు మంజూరు కావడంతో వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మెడబోయిన వెంకటేశ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కుతాడి రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవ పట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, నాయకులు సోమసాని వెంకటేశ్, గోరంటి రవీందర్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి

ప్రమాదాల నివారణ మన చేతిల్లోనే ఉంది : ఎసిపి

శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల నివారణ మన చేతిల్లోనే ఉందని, రోడ్డు భద్రత నియమాలు పాటించటం ద్వారా సురక్షితంగా ఇంటికి చేరగలుగుతారని మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి సూచించారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేట, తూంకుంట గ్రామాల్లో, అదే విధంగ రాత్రికి మూడుచింతలపల్లి మున్సిపాల్టీలోని జగ్గంగూడలో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని వాహనదారులకు, యువకులకు అవగాహన కల్పించటానికి రోడ్డు భద్రతపై, గతంలో జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలపై ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. దీనిలో పాల్గొన్న మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని స్పష్టం చేశారు. ద్విచక్రవాహనదారులు కచ్చితంగ హెల్మెట్స్ ధరించాలని, కారులు నడుపుతున్న వారు సీట్ బెల్ట్‌ను పెట్టుకోవాలని ఆయన సూచించారు. వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్లు మాట్లాడవద్దని దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు. రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలు అంటూ జరగవని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అల్వాల్ ట్రాఫిక్ సిఐ శంకరయ్య, ట్రాఫిక్ ఎస్ఐలు కిషోర్, రాజశేఖర్, నవీన్‌రెడ్డి, సిబ్బంది, జగ్గంగూడలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కీసర, జనవరి 4, ప్రభాతవార్త : మూగ జీవాల నుంచి రక్తం సేకరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన ఆదివారం కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కీసర సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం జిహెచ్‌ఎంసి పరిధిలోని నాగారం సత్యనారాయణ కాలనీలోని సోను చికెన్ అండ్ మటన్ షాపుపై ఆదివారం తెల్లవారుఝామున దాడి నిర్వహించామని తెలిపారు. షాపు యజమాని సుందర్ సోను, అతని ఉద్యోగి అఖిల్ అనే ఇద్దరు వ్యక్తులు గొర్రెలు, మెకల నుండి రక్తాన్ని సేకరిస్తూ ఆ రక్తాన్ని సుమారు 130 బ్యాగులలో నిల్వ ఉంచినట్లు గుర్తించామన్నారు. ఇలా సేకరించిన రక్తాన్ని కాచిగూడలోని సిఎస్‌కే ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ సంస్థకు విక్రయించి ల్యాబోరేటరీలో ఉపయోగపడే షీప్ బ్లడ్ ఆగర్ ప్లేట్స్ తయారీకి వినియోగిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. నకిలీ వెటర్నరీ డాక్టర్ సంజయ్‌తో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం జీహెచ్‌ఎంసీ అధికారులకు, వెటర్నరీ డిపార్ట్‌మెంట్‌కి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాగారంలో రక్త పిశాచాలు

మూగ జీవాల నుంచి 130 బ్యాగుల రక్త సేకరణ

కాచిగూడలోని ఓ ఎగుమతి సంస్థకు తరలింపు

జీవాల నుంచి రక్త సేకరణకు కేంద్రస్థానం ఇదే..

ఓటర్ల జాబితాపైనే అందరి దృష్టి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 4, ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఉన్న శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపాల్టీలో, మూడుచింతలపల్లి (మండలం) మున్సిపాల్టీలో, మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్ మున్సిపాల్టీల్లో రాజకీయ వేడి పుంజుకుంటుంది. త్వరలో ఎన్నికలు నిర్వహించటానికి అధికార యంత్రాంగం కసరత్తులు చేపట్టటంతో వివిధ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కూడ మున్సిపల్ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. ముందుగా ఓటర్ల జాబితాపై దృష్టి సారించాలని, వార్డుల వారీగ ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పార్టీ అధిష్టానాల నుంచి పార్టీ నాయకులకు ఆదేశాలు అందటంతో అంతా వార్డుల వారీగ ఓటరు జాబితాలపై పార్టీల నాయకులు కసరత్తులు చేస్తున్నారు. ఇక త్వరలోనే వార్డుల వారీగ రిజర్వేషన్లు వెలువడనున్నందున ఆయా రాజకీయ పార్టీలు కూడ ఏ రిజర్వేషన్ వస్తే ఎవరిని బరిలో ఉంచాలన్న దానిపై పార్టీ నాయకత్వాలు దృష్టి సారించాయి. ఓటర్ల జాబితాలపై ఈ నెల 5న జరుగనున్న అన్ని పార్టీల నాయకులతో అధికారులు నిర్వహించే సమావేశంలో బోగస్ ఓట్లు ఏమైనా ఉంటే అభ్యంతరాలు తెలిపే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు. పార్టీల నాయకులు ముందుగా ఓటరు జాబితాలపై దృష్టి సారిస్తే ఎన్నికలకు వెళ్లటానికి సులభం అవుతుందని భావిస్తున్నారు. ఏది ఏమైనా రిజర్వేషన్లు ఏది వచ్చినా ఆయా వర్గానికి చెందిన నాయకులను మున్సిపల్ పోరుకు సిద్ధం చేస్తూ సమాయత్తం చేస్తున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికలు త్వరలోనే జరుగుతాయని, ప్రజల్లో ఉండే నాయకులనే ప్రజలు మున్సిపల్‌లో గెలిపించే అవకాశాలు ఉంటాయని భావిస్తు

అధిష్టానాల నుంచి పార్టీ నాయకులకు ఆదేశాలు

10న ఓటర్ల తుది జాబితా

నేడు నేతలతో కీలక సమావేశం

బోగస్ ఓట్లపై అభ్యంతరాల వెల్లడికి సమాయత్తం

వార్డుల వారీ రిజర్వేషన్లపై సర్వత్రా ఉత్కంఠ

నాయకులు అందుబాటులో ఉంటూ సిద్ధం అవుతున్నారు. ఇక ఏ వార్డు ఏ రిజర్వేషన్ వస్తుందోనన్న టెన్షన్‌లో పార్టీల నాయకులు ఉన్నారు. జిల్లాలో ఇక కేవలం మూడు మున్సిపాల్టీలు మాత్రమే ఉండటం, మిగతా అన్ని మండలాలు, మున్సిపాల్టీలు అన్ని కూడ గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం కావటం వాటికి ప్రత్యేకంగ జిహెచ్‌ఎంసి ఎన్నికలతో జరుగనున్నందున అన్ని రాజకీయ పార్టీల అందరి దృష్టి జిల్లాలోని ఈ మూడు మున్సిపాల్టీలపైనే పడిందని చెప్పవచ్చు. కేవలం మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్ మున్సిపాల్టీ, శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపాల్టీ, మూడుచింతలపల్లి (మండలం) మున్సిపాల్టీలకు ఎన్నికలు జరుగనున్నందున రాజకీయ పార్టీల నాయకులు అందరిని మున్సిపల్ పోరుకు సిద్ధం చేస్తున్నారు. ముందుగా వార్డులకు ఎన్నికలు నిర్వహించి ఆ తరువాత ఎన్నికల తరువాత మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలు జరుగనున్నందున ఇక వార్డులలో పోటీకి దింపే ఆలోచనలతో, వ్యూహాలతో పార్టీల నాయకత్వం కసరత్తులు చేపట్టింది. ఆ మూడు మున్సిపాల్టీల్లో

రాజకీయ వేడి ఆరంభమైంది. ఇక పోటీ చేయాలనుకున్న వారు రిజర్వేషన్ల ఖరారు కోసం ఎదురు చూస్తున్నారు. గ్రామీణ వాతావరణంగ ఉన్న ఆయా మున్సిపాల్టీలు ఏర్పడటం, ఆయా మున్సిపల్ పరిధిలోని గ్రామాలు అన్ని కూడ రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. ఇక మున్సిపల్ వార్డులపైనే అందరి దృష్టి పడింది.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఉన్న అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మూడు మున్సిపాల్టీలు ఉన్నాయి. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగ మున్సిపల్ ఎన్నికల నిర్వాహణకు ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాలను డ్రాఫ్టు చేయగా, ఇక తుది జాబితాను ఈ నెల 10వ తేదీన ప్రకటించనున్నందున, ఇక త్వరలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రావచ్చని స్పష్టం అవుతోంది. అలియాబాద్ మున్సిపాల్టీలో 20 వార్డులు, మూడుచింతలపల్లి మున్సిపాల్టీలో 24వార్డులు, ఎల్లంపేట్ మున్సిపాల్టీలో 24వార్డులు ఉండి ఇప్పటికే మున్సిపల్ వార్డుల వారీగ ఓటర్ల డ్రాఫ్టు జాబితా సిద్ధం చేసి ప్రకటించారు.

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల రైతులు, అధికారులు రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఉద్యాన ఉత్సవ్‌లో పాల్గొన్న దృశ్యం

రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్

పాల్గొన్న శామీర్‌పేట, మూడుచింతలపల్లి రైతులు

కూరగాయలు, పూల సాగుపై అవగాహన

శామీర్‌పేట, జనవరి 4, ప్రభాతవార్త : శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు చెందిన రైతులు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారం శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలకు చెందిన పలువురు రైతులు మండలాల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రపతి నిలయానికి వెళ్లి ఉద్యాన ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉద్యాన కూరగాయ పంటలు, పూల పంటల సాగుపై అవగాహన పొందటానికి రైతులు పాల్గొనటం జరిగింది. ఉద్యానవ